# సూర్య


నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి




మెదక్



సంగారెడ్డి



సిద్దిపేట


శనివారం 21 డిసెంబరు 2024


## గ్రంథాలయ పుస్తకాలు
## విద్యార్థులు చదివేలా చూడాలి



● గ్రంథాలయాన్ని ప్రారంభించిన

: జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి



●కంకోల్ ప్రాథమిక పాఠశాలలో

రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ

ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు


మిగతా 4లో


ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను

## పక్కాగా చేపట్టాలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




మిగతా 4లో


## సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అభిషేకం




మిగతా 5లో


## శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవము ఏర్పాట్లను పరిశీలించిన

జిల్లా కలెక్టర్ ఏం .మను చౌదరి, పోలీస్ కమీషనర్ అనురాధ




మిగతా 4లో




## మంజీర పాఠశాలలో ట్రెడిషనల్ డే ఘనంగా నిర్వహించారు






మిగతా 8లో

# కేటీఆర్ ను చూసి ఓర్వలేకనే అక్రమ కేసులు

**- ప్రభుత్వంపై చేస్తున్న పోరాటాన్ని తట్టుకోలేక జవాబు చెప్పే దమ్ము లేకా అక్రమ కేసులు**

**- ఎంపీటీసీల ఫోరమ్ మాజీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్**



కుకునూరుపల్లి,మేజర్ న్యూస్: బీఆర్ఎస్ పార్టీని ఎదుర్కొనే దమ్ము లేక కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ కుటుంబమే లక్ష్యంగా చేసుకుని అక్రమ కేసులు బనాయించడం సరికాదని ఎంపీటీసీల ఫోరమ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు.కుకునూరుపల్లి మండల కేంద్రంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచానికి గొప్పగా పరిచయం చేసి హైదరాబాద్ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన కేటీఆర్ గారి పై గౌరవం ఉండాల్సింది పోయి నేడు ప్రతిపక్ష నాయకుడిగా ప్రజలకు అండగా ఉంటూ ప్రభుత్వంపై చేస్తున్న పోరాటాన్ని తట్టుకోలేక జవాబు చెప్పే దమ్ము లేకా అక్రమ కేసు పెట్టి ప్రశ్నించే గొంతును నొక్కోలాని చూస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతీ తెలంగాణ బిడ్డ కేటీఆర్ వెంటే ఉన్నారని యావత్ తెలంగాణ ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారని ఆయన తెలిపారు.కేటీఆర్ పై పెట్టిన కేసును వెంటనే వాపస్ తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈఫార్ములా కార్ రేసింగ్ విజయవంతం అయింది నిజం హైదరాబాద్ నగర బ్రాండ్ ఇమేజ్ ను అంతర్జాతీయంగా రెట్టింపు చేసింది నిజం అని అన్నారు.ఈరేసింగ్ ద్వారా హైదారాబాద్కు 700కోట్ల ఆదాయం నిజం2000 కోట్ల పెట్టుబడులు నిజం ఇందులో అవినీతి జరిగలేదన్నది అందరికి తెలుసన్నారు.కావాలని దొంగ కాంగ్రెస్ పార్టీ కెటిఆర్ మీద తప్పుడు కేసు బనాయిస్తున్నదని అన్నారు.ఇలాంటి దొంగ కేసులు కెటిఆర్ గారిని ఏం చేయలేవు అని బీఆర్ఎస్ పార్టీ ఆత్మస్తైర్యాన్ని దెబ్బ తీయలేవు అన్నారు.ఈఅక్రమ కేసులతో బీఆర్ఎస్ క్యాడర్ మరింత పుంజుకుంటున్నదాని తెలిపారు. తెలంగాణ ప్రజలు మీకు తగిన రీతిలో బుద్ధి చెప్తారని అన్నారు. లక్షల కోట్ల ఆరోపణలు బీఆర్ఎస్ పార్టీ మీద చేశారు.ప్రజలను ఏమార్చారు.ఎన్నికల్లో గెలిచి ఏడాది దాటింది.లక్షలు, వేలు వందలు...అసలే ఆరోపణను నిరూపణ కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేదని అన్నారు.చేసిన ఆరోపణలన్నీ ఉత్తివేనని తేలిపోయిందని ప్రజలకు అర్థం అవుతుందని అన్నారు.ఇక ఇప్పుడు తాజాగా రూ.45 కోట్లు ఫార్ములా ఈరేసింగ్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిన మొత్తం గురించి ఒక అబద్ధాన్ని తెరమీదకు తెచ్చారని 2023లో దేశంలో అనేక నగరాలను కాదని హైదరాబాదును ఫార్ములా–ఈ రేస్ కోసం ఎంచుకోవడం మనకు గర్వకారణం అని ఈరేస్ నిర్వహించిన ప్రముఖ ప్రపంచ నగరాల్లో సరసన హైదరాబాద్ను నిలబెట్టింది కేటీఆర్ అని అన్నారు. కానీ కాంగ్రెస్ రాగానే కేవలం కక్ష సాధింపుగా ఈ రేస్ను రద్దు చేసిందని ఇప్పుడు కేటీఆర్ మీద అక్రమ కేసులు బనాయించిదని తెలిపారు.రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా హైదరాబాద్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ని దెబ్బ తీసే దుందుడుకు చర్యలు రేవంత్ రెడ్డి పతనానికి దారి తీస్తాయని నిజం న్యాయస్థానాల సాక్షిగా తేలుతుందని ప్రజాకోర్టులో నీరంకుశ ప్రభుత్వనీకి శిక్ష తప్పదని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బచ్చలి మైపాల్ పాల రమేష్ గౌడ్ మామిడి కృష్ణ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## కళా బృందం చే ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు కార్యక్రమము నిర్వహించిన పోలీస్ బృందం

**- ముడనమ్మకాలు నమ్మవద్దు - సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి - గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు - పదార్థాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి - ఇంట్లో ఉన్న యువకులు పిల్లలపై ఒక కన్నేసి ఉంచాలి - వారుఎక్కడికివెళుతున్నారు.ఏమిచెస్తున్నారు - ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు గమనిస్తూ ఉండాలి - రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి - మోటర్ సైకిల్ వాహన దారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి**



దుబ్బాక అర్సి. అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: పోలీసు కళా బృందం ప్రజలను చైతన్య పరిచే కనువిప్పు అనే కార్యక్రమములో బాగంగా మండల పరిధిలోని ఖాజీ పూర్ గ్రామములో గురువారం రాత్రి జరిగిన కార్యక్రమములో భూంపల్లి హెడ్ కానిస్టేబుల్ రామ్మోహన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలన్నారు. మోటార్ సైకిల్ హనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాన్ని డ్రైవ్ చేయాలన్నారు, చాలా రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదం వల్లే జరుగుతున్నాయనితెలిపారు, ఒక రోడ్డు ప్రమాదం ఒక కుటుంబాన్ని ఆర్థికంగా మానసికంగా కృంగదీస్తుందని అన్నారు. రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించడం చాలా ముఖ్యంమని తెలిపారు. అవసరం మేరకే సెల్ ఫోన్ వాడాలి గూగుల్ పే ఫోన్ పే చేసేటప్పుడు జాగ్రత్త చర్యలు తీసుకోవాలనిచూసించారు. మూఢనమ్మకాలు నమ్మవద్దన్నారు.సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలనియెలిపారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంట్లో ఉన్న యువకులు పిల్లలపై ఒక కన్నేసి ఉంచాల ని ఎక్కడికి వెళ్తున్నారు. ఏం చేస్తున్నారు, ఎలాంటి స్నేహితులతో తిరుగుతున్నారు గమనిస్తూ ఉండాలన్నారు. సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.మూఢన మ్మకాలు రోడ్డు ప్రమాదాలు గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలు మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు సామాజిక రుక్మతల గురించి సిద్దిపేట పోలీస్ కళాబృందం సభ్యులు బాలు రాజు తిరుమల తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం సభ్యులు రవి రవీందర్ ఎల్లయ్య తిరుమలయ్య క్రాంతి కుమార్ భార్గవి నాటకం పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు ప్రజాప్రతినిధులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# పదవ తరగతి విద్యార్థులు ఇష్టంతో కష్టపడి

## మంచి ఫలితాలు సాధించాలి

రామాయంపేట మేజర్ న్యూస్: పదవ తరగతి విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని నిజాంపేట మండల విద్యాధికారి యాదగిరి రాంపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సూచించారు. రాంపూర్ ఉన్నత పాఠశాలను ప్రార్థన సమయంలో సందర్శించడంతోపాటు తొమ్మిదవ తరగతి మరియు పదవ తరగతి విద్యార్థుల తరగతి గది బోధనలను పరిశీలించడం జరిగినది. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు ఇష్టపడి చదవాలి అని, విషయాన్ని అవగాహన చేసుకుని చదవాలి అని, మంచి జీపిఎ సాధించాలని సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా మధ్యాహ్న భోజనాన్ని కూడా పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మారెడ్డి ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, సుకన్య, నరేష్, చంద్రకాంత్, కుమారస్వామి, షాదుల్ పాల్గొన్నారు.



## అధ్వాన్నంగా మారిన రైతు వేదిక దుస్థితి



మద్దూర్/దూల్మిట్ట,మేజర్ న్యూస్: దూల్మిట్ట మండలంలోని కొండాపూర్ గ్రామంలో నిర్మించిన రైతు వేదిక దుస్థితి అధ్వానంగా మారిన పట్టించుకునే నాధుడే కరవయ్యారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రైతు వేదికకు కాంట్రాక్టర్ నాసిరకంగా నిర్మాణాలు చేపట్టడంతో రైతు వేదికకు బిగించిన డోర్లు శిథిలమై దర్శనమిస్తున్నాయి. డోర్లు శిథిలం కావడంతో రైతు వేదికకు రక్షణ లేకుండా పోయింది. రైతు వేదికలో అధికారులు వచ్చి విధులు నిర్వహించాలన్న తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీస సౌకర్యాలు లేకుండా రైతు వేదికలు ఉన్నాయి. రైతు వేదిక వద్ద నిర్మాణం చేపట్టిన మరుగుదొడ్లు నిరుపయోగంగా ఉండడంతో రైతు వేదికకు వచ్చే రైతులు అధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతు వేదిక డోర్లు శిథిలం కావడంతో రైతు వేదిక అసాంఘిక కార్యక్రమాలకు అడ్డగా మారిందని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే శిథిలమైన డోర్లకు మరమ్మత్తులు చేపట్టాలని మరుగుదొడ్ల మరమ్మత్తులు చేపట్టి రైతు వేదికను వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆటో డ్రైవర్ల ముందస్తు అరెస్ట్



మద్దూర్/మేజర్ న్యూస్: తెలంగాణ స్టేట్ ఆటో డ్రైవర్స్ రియాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా మద్దూరు మండల ఆటో డ్రైవర్లను శుక్రవారం తెల్లవారుజామున మద్దూర్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు పథకం ద్వారా ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆటోలు నడవక కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితులలో ఆటో డ్రైవర్ కుటుంబాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఉచిత బస్సు పథకం ద్వారా నష్టపోయిన ఆటో డ్రైవర్ కుటుంబాలకి నెలకు 12 వేల రూపాయల చొప్పున ఇచ్చి ఆటో డ్రైవర్స్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఆటో డ్రైవర్లు ఏకమై దశలవారీగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల ఆటో డ్రైవర్లు ఉన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



సిద్దిపేట రూరల్,మేజర్ న్యూస్: అప్పుల బాధ తాళ లేక చెట్టు కు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పెద్దలింగారెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. సిద్దిపేట రూరల్ ఎస్సై అపూర్వ రెడ్డి తెలిపిన వివరాల మేరకు పెద్ద లింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కొమ్మరాజుల కనకయ్య (48) కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. కాగా ఐదు సంవత్సరాల క్రితం ఇల్లు కట్టడంతో పాటు, తన ఇద్దరు బిడ్డల వివాహం చేయగా, ఆ సమయంలో అతనికి దాదాపు 15 లక్షల వరకు అప్పు అయిందని, ఆ అప్పులు తీర్చడానికి అతను తన ట్రాక్టర్, ఇల్లు పై లోన్ తీసుకున్నాడు. అయినప్పటికీ అప్పులు తీరకపోవంతో, కొద్ది రోజులుగా తీవ్ర మనోవేదనకు గురవుతు వస్తున్నాడు. ఈ క్రమంలో గురువారం రాత్రి ఇంట్లో నుంచి వెళ్లి, అదే గ్రామానికి చెందిన లింగాల జైపాల్ మామిడి తోటలో మామిడి చెట్టుకు ఉరివేసుకొని చనిపోయాడు. మృతుడి కొడుకు కొమ్మ రాజుల కిషన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# దక్షిణ భారతదేశంలో వ్యాపార కార్యకలాపాలను విస్తరించనున్న రిలయన్స్ రిటైల్

## 'యూస్టా' సరికొత్త స్టోర్ ప్రారంభం




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి):రిలయన్స్ రిటైల్ యొక్క లేటెస్ట్ స్టైల్ ఐకాన్ కలెక్షన్ యూస్టా. ఇప్పటికే భారతదేశంలోని యువతను విశేషంగా ఆకట్టుకున్న యూస్టా బ్రాండ్ కలెక్షన్... ఇప్పుడు తమ వ్యాపార పరిధిని దక్షిణ భారతదేశ వ్యాప్తంగా మరింతగా విస్తరించే క్రమంలో భాగంగా హైదరాబాద్ లోని నాగోల్ లో సరికొత్త స్టోర్ ని ప్రారంభించింది. ఈ సరికొత్త స్టోర్..నాగోల్-అల్కాపురి క్రాస్ రోడ్స్ లో ప్రారంభించబడింది. యూస్టా ప్రారంభం నుంచే ఫ్యాషన్ ప్రపంచంలో సంచలనాలు నమోదు చేస్తూనే ఉంది. ఈ యూస్టా స్టోర్స్ ప్రస్తుతం మహారాష్ట్ర, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, జార?ండ్ మరియు ఉత్తరాఖండ్‌లలో రాష్ట్రాల్లో విస్తరించి ఉన్నాయి. విలక్షణమైన "స్టారింగ్ నౌ" కలెక్షన్ ద్వారా డిఫరెంట్ రేంజ్ ట్రెండీ టాప్-టు-బాటమ్ ఎంసెట్‌లు, యునిసెక్స్, క్యారెక్టర్ మర్చండైజ్, వీక్లీ ఫ్యాషన్ డ్రాప్‌లతో యువతను ఆకర్షించేలా యూస్టా స్టోర్స్ సిద్ధంగా ఉన్నాయి. ఇక అన్నింటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏంటంటే... యూస్టా స్టోర్స్ లో దుస్తులు కేవలం రూ. 179 నుంచి ప్రారంభం అవుతాయి. తద్వారా యువతకు అవసరమైన దుస్తుల్ని అతి తక్కువ ధరకే అందిస్తూ అందర్నీ ఆకర్షిస్తోంది యూస్టా.

ఇక నాగోల్ లో ఏర్పాటు చేసిన స్టోర్ విషయానికి వస్తే... గతంలో ఉన్నటువంటి కౌంటర్ పార్ట్ స్టోర్‌ల మాదిరిగానే ఇక్కడ కూడా సమకాలీన షాపింగ్ అనుభవాన్ని అందిస్తుంది. స్వీయ-చెక్ అవుట్ కౌంటర్ లు, వినియోగదారుల కోసం ఛార్జింగ్ స్టేషన్‌లతో పాటు ఆధునిక, సాంకేతికతతో ప్రారంభించబడిన షాపింగ్ వాతావరణాన్ని అందించేందుకు సిద్ధంగా ఉంది. కస్టమర్ ఇన్‌ఫ్లుయెన్సర్ ప్రోగ్రామ్‌తో యూస్టాతో వారి ప్రత్యేకమైన మరియు ఇష్టమైన స్టైల్‌లను పోస్ట్ చేయడానికి బ్రాండ్ తన కస్టమర్‌లను ఆహ్వానిస్తుంది.యూస్టా కమ్యూనిటీ ఎంగేజ్‌మెంట్ మరియు సుస్థిరతను కూడా నొక్కి చెబుతుంది. ఈ స్టోర్ స్థానికంగా ఉండే లాభాపేక్ష లేని సంస్థలకు సహకరిస్తుంది. కమ్యూనిటీ మద్దతు స్థిరత్వ ప్రయత్నాలలో భాగంగా పాత దుస్తులను విరాళం గా ఇవ్వమని వినియోగదారులను ప్రోత్సహిస్తుంది .వినియోగదారులు ఇప్పుడు నాగోల్‌లో అద్భుత మైన కలెక్షన్ ను అన్వేషించవచ్చు. లేదా వారు ఏ జియో,జియో మార్ట్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా ఆన్‌లైన్‌లో షాపింగ్ చేయవచ్చు. మరిన్ని తాజా అప్‌డేట్‌లు ఫ్యాషన్ అప్ డేట్స్ కోసం,ఏయస్టా ఫ్యాషన్ ఇన్స్ స్ట్రో గ్రాం లో యూస్టా నిఫాలో అవ్వండి.

# అధ్వయ పేరుతో వార్షికోత్సవం జరుపుకున్న శ్రీసాయి సరస్వతి విద్యానికేతన్

### ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ జి.వెన్నెల





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్‌బీ అధ్వయ పేరుతో వార్షికోత్సవం శ్రీసాయి సరస్వతి విద్యానికేతన్ జరుపుకుంది. యూసఫ్ గూడ కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాంస్కృతిక శాఖ చైర్మన్ జి.వెన్నెల హాజరయ్యారు. పాఠశాల చైర్పర్సన్ బి.శిరీష శంకర్, ప్రిన్సిపాల్ ఉషామీనాక్షి ఆధ్వర్యం లో నిర్వహించిన వేడుకలో విద్యార్థులు మహారాష్ట్ర, బీహార్, కర్ణాటక మొదలగు రాష్ట్రాలలో జీవన విధానం, రైతుల గురించి చిన్నారుల ఇచ్చిన ప్రదర్శన అద్యంతం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# సమస్యల పరిష్కారనికై హెచ్.యం.డబ్ల్యూ. ఎస్ఎస్‌బి యండి. అశోక్ రెడ్డిని కలిసిన ఎంఎల్ఏ మర్రి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : మల్కాజిగిరి నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యల పరిష్కారానికై హెచ్. ఎం డబ్ల్యూ. ఎస్. ఎస్. బి., ఎం. డి. అశోక్ రెడ్డి ని తన కార్యాలయం లో కల్సిన మల్కాజ్గిరి శాసన సభ్యులు మర్రి రాజా శేఖర్ రెడ్డి పాలు సమస్యలపై ఎం. డి. తో చర్చించసారు.అనంతరం సమస్యలను పరిష్కరించాలంటూ రూపొందించిన వినతి పత్రాన్ని ఎం ఎల్ ఏ., చేతులమీదుగా బి. ఆర్. ఎస్. నాయకులు అందజేశారు.మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలో ప్రశ్నాత్మకంగా మారిన, గ్రీన్ ల్యాండ్స్ ఎన్క్లేవ్,గంగా అవెన్యూ, శ్రీనివాసిక శాన్వి విల్లాస్ , కాశీ పురం, ఎం.హెచ్.ఆర్.కాలనీ మరియు ఎం.ఈ.ఎస్ కాలనీ ఈ ఏడు కాలనీల డ్రైన్ అవుట్లేట్ మరియు స్టార్మ్ వాటర్ డ్రైన్ సమస్య, నెరెడ్మేట్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప సముదాయంలో గత దశాబ్ద కాలం నుండి మంచి నీటి కనెక్షన్లు ఇవ్వడంలో జరుగుతున్న జాప్యం, గౌతమ్ నగర్ , మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ల ప్రజలకు మంచినీటిని సమగ్రంగా అధించి, మంచి నీటి కష్టాలు తీర్చేందుకు.. మహింద్రహిల్స్ లో 5 ఎం. ఎల్. కెపాసిటి గల రిజర్వాయర్ నిర్మించాలని, నియోజకవర్గంలోని 9 డివిజన్లలో అత్యవసరంగా చేయవలసిన పనులకు 250కోట్లు మంజూరు చేయాలని,జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వం దృష్టికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ తీసుకెళ్లడం జరిగింది, ఎమ్మెల్యే ప్రస్తావించిన సమస్యల పై ముఖ్యమంత్రితో సహా



సంబంధిత మంత్రులు కూడా సానుకూలంగా స్పందించి త్వరలోనే పనులు కార్యరూపం దాల్చనున్నాయని సమాధానం ఇచ్చారు.సమస్యల పరిష్కారా నికిఎమ్మెల్యే చేస్తున్న కృషికి కొనసాగింపుగా ఈ రోజు వాటర్ వర్క్స యం.డి.అశోక్ రెడ్డి ని తన కార్యాలయంలో కలిసి అపరిష్కృతంగా ఉన్న పనులను ప్రారంభించాలని, రానున్న ఎండాకాలన్ని ద్రుష్టిలో ఉంచుకొని ప్రజల దాహార్తి తీర్చేందుకు కృషి చేయాలని కోరడం జరిగింది.కార్యక్రమం లో ఆయన పలువురు బి. ఆర్. ఎస్. నాయకులు ఉన్నారు.

# ప్రమా ఇండియా వీడియో సెక్యూరిటీ ప్రొడక్ట్, కస్టమ్ వెర్టికల్ సొల్యూషన్స్ ప్రదర్శన

హైదరాబాద్, మేజర్ న్యూస్: ఐఎఫ్ఎస్ఈసీ ఇండియా సెక్యూరిటీ ఎక్స్‌పో 2024లో 'ప్రమా ఇండియా' దేశీయంగా తయారు చేసిన వీడియో సెక్యూరిటీ ప్రొడక్ట్, కస్టమ్ వెర్టికల్ సొల్యూషన్లను ప్రదర్శించింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఐఓటీ సెక్యూరిటీ టెక్నాలజీస్ వంటి అత్యాధునిక ప్రొడక్ట్స్ ప్రమా స్టాల్లో కలవు. ఈ ఎక్స్‌పో న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతుంది. ఈ ఎక్స్‌పోలో విస్తృత శ్రేణిలో కొత్తగా ప్రారంభిన వీడియో సెక్యూరిటీ కెమెరాలు ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రమా ఇండియా ప్రతినిధి మాట్లాడుతూ ఈ ఎక్స్‌పోలో స్వదేశీ వీడియో సెక్యూరిటీ ప్రొడక్ట్స్, సొల్యూషన్లను ప్రదర్శిస్తున్నామని తెలిపారు. భారతదేశాన్ని వీడియో సెక్యూరిటీ ఉత్పత్తుల గ్లోబల్ మ్యాప్‌లో నిలపడం మా ప్రధాన లక్ష్యమన్నారు. ప్రమా స్వదేశీ బ్రాండ్ 'ఆత్మనిర్భర్ భారత్ అభియాన్'కు కట్టుబడి ఉందన్నారు. ముంబై సమీపంలోని స్వదేశీ తయారీ కేంద్రంలో అధిక నాణ్యత గల వీడియో సెక్యూరిటీ ప్రొడక్ట్స్ తయారు చేస్తున్నామన్నారు. ఈ ఎక్స్‌పోలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సెన్స్ సిరీస్ కెమెరాలు, రంగిన్ వ్యూ సిరీస్, ఏటీఎంఎస్ (అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సొల్యూషన్) సిరీస్ కెమెరా, డీవీఆర్‌లు, ఎన్వీఆర్‌లు, నెట్‌వర్క్ స్విచ్‌లు, కేబుల్స్ తదితర ఉన్నాయన్నారు. ఈ ఎక్స్‌పోలో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ప్రమా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వినయ్ మిశ్రా 'స్మార్టర్, శక్తివంతమైన భారత్ కోసం స్వదేశీ భద్రతా టెక్ ఇన్నోవేషన్లు' అనే అంశంపై ప్రదర్శన ఇచ్చారు. 'ఏఐ/ఎంఎల్, జనరేటివ్ ఏఐ వంటి టెక్నాలజీ యుగంలో కార్పొరేట్ భద్రత' అనే అంశంపై ప్రమా ఇండియా జాతీయ స్థాయి ప్యానెల్ చర్చలో పాల్గొంది. చర్చలో ప్రమా ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ హిమాన్షు జైన్ నూతన ఆవిష్కరణలను పంచుకున్నారు. ఈ ఎక్స్‌పోలో ప్రమా ఇండియా స్టాల్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది, ముఖ్యంగా క్యూబ్ ఎల్‌ఈడీ డిస్‌ప్లే, థీమాటిక్ గ్రాఫిక్స్ కారణంగా వెర్టికల్ సొల్యూషన్లు, ప్రొడక్ట్ పోర్ట్‌ఫోలియో ప్రదర్శన సందర్శకులను ఆకట్టుకుంది.

టిఎన్.జి.ఓ.యూనియన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో

# 11వ బి.స్వామినాథన్ క్రికెట్ టోర్నమెంట్

## పాల్గొన్న టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః టి.ఎన్.జి.ఓ. రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీల ఆదేశాలమేరకు హైదరాబాద్ యూనియన్ జిల్లా అధ్యక్షులు విక్రమ్‌కుమార్ ఆధ్వర్యంలో 11వ బి. స్వామినాథన్ క్రికెట్ టోర్నమెంట్ మూడో రోజులో భాగంగా గురువారం పురుషులకు,మహిళలకు ఇండోర్ ఆట పోటీలకు టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు,ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కేంద్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్. ముజీబ్‌హుస్సేనీలు పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలో క్యారమ్ చెస్,షటిల్ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో టి.జి.ఓ.హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.బి. కృష్ణాయాదవ్,సెంట్రల్ యూనియస్ అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వెంకట్,నాయకులు లక్ష్మణ్,హరికృష్ణ, మహ్మద్ నాజీర్, బి. శంకర్,జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ కె.ఆర్.రాజ్‌కుమార్,సభ్యులు కె. శ్రీనివాస్,ఖాలీద్,వైదిక్ ,ముఖీమ్ ఖురేషి, గీతా సింగ్,సుజాత,జహంగీర్ పాష,మహ్మద్ వహీద్, ముస్తఫా, జి. ప్రభాకర్,జానకి తదితరులు పాల్గొన్నారు. .




తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ పుస్తకాలుః తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ ప్రచు రించిన పలు పుస్తకాలు కవత్వం, కథలు, ఇతర పుస్తకాలు బుక్ ఫెయిర్‌లో లభి స్తున్నాయి. ప్రభుత్వం తరపున ప్రచురించిన తెలంగాణసాహిత్యం కోసం సాంస్కృతిక శాఖ స్టాల్లో అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. -ముషీరాబాద్‌మేజర్‌న్యూస్

# పుస్తకం విలువ తగ్గదు...



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : పుస్తకం ఎప్పటికీ విజ్ఞానానికి, ప్రపంచ జ్ఞానానికి అద్దం లాంటిది. అత్యాధునిక కాలం లో కూడా ఇంకా పుస్తకానికి విలువ ఉంది అంటే ఇలాంటి ప్రదర్శనశాలలే కారణం.. అయితే ఏ పుస్తకాలు, ఎలాంటి గ్రంథాలు ఎక్కువగా అమ్ముడుపోతున్నాయి? ఎందుకు? అనే విషయాలపై ప్రత్యేక పరిశీలన చేయాలి. దాన్ని బట్టి సమాజం ఏ దృక్కోణాన్ని ఎక్కువ గమనిస్తోందో తెలుసుకోవచ్చు వర్గాలుగా, ప్రాంతీయలుగా విడిపోయినా సరే మనిషి ఆసక్తి అనేది ఒకే దానిపై ఉంటుంది అనేది అందరికీ అర్థమవుతుంది.ముఖ్యంగా బాలసాహిత్యం, పరిశోదనా గ్రంథాలు సమాజానికి ఎంతో అవసరం అని గుర్తించాలి. 6వాళ్ళు తరగతి నుండి పదవ తరగతి పుస్తకాల్లో ఇప్పుడు వచ్చే గ్రంథాల్లోని ప్రామాణికమైన విషయాలు పాఠ్యంశాలుగా వచ్చేలా చూడాలి. అప్పుడే రచయితలకు ప్రోత్సాహం ఉంటుంది. కొని చదవాలనే ఆసక్తి పెరుగుతుంది. పుస్తకం హస్త భూషణమే కాదు. మస్తక భూషణం కూడా.



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః డా.పెదపాటి నాగేశ్వరరావు ప్రముఖ రచయిత.పెదపాటి 100 పుస్తకాలకు పైగా రచించారు. విశ్వకర్మ సాహిత్యాన్ని విస్తృతంగా అందించారు. కవితలు- 15, సాహిత్యం- 11,జీవిత చరిత్రలు- 1, వేదాంత గ్రంథాలు- 17, శాస్త్ర గ్రంథాలు- 15,సంస్కృతం, ఆంగ్ల పుస్తకాలు -12, బాలసాహిత్యం- 20,పత్రికలుసంపాకత్వం-5..ఇలా 100పుస్తకాలను పెదపాటి తీసుకువచ్చారు.ఈ పుస్తకాలన్నీ రచయితల వ్యక్తిగత స్టాల్స్ కేటగిరిలో అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వ రిటైర్డ్ ఉపాధ్యాయుడు చామర్తి వాణీశ్వరశాస్త్రి తెలిపారు. పెదపాటి సాహిత్యం గొప్ప విజ్ఞానాన్ని అందిస్తుందని ఆయన పేర్కొన్నారు.

# గ్రంథాలయ పుస్తకాలు విద్యార్థులు చదివేలా చూడాలి

- కంకోల్ ప్రాథమిక పాఠశాలలో రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రంథాలయం ఏర్పాటు
- గ్రంథాలయాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి






సంగారెడ్డి, మేటర్ న్యూస్ ప్రతినిధి...గ్రంథాలయాల ప్రాముఖ్యత విద్యార్థులకు తెలిపి విద్యార్థులు గ్రంథాలయ పుస్తకాలను చదివేలా చూడాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. శుక్రవారం కంకోల్ ప్రాథమిక పాఠశాలలో రీడ్ టు రూమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇన్స్ట్రక్షన్స్ ప్రోగ్రాంలో భాగంగా ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రిసెప్షన్స్ లో భాగంగా ఒకటవ తరగతి విద్యార్థుల పైన ఉపాధ్యాయులు ఎక్కువగా దృష్టి పెట్టాలని దానితో పాటుగా గ్రంథాలయ పుస్తకాలను కూడా వాడాలని కలెక్టర్ తెలిపారు. గ్రంథాలయం యొక్క ప్రాముఖ్యత వాటి నిర్వహణ గురించి చర్చిస్తూ ప్రతిరోజు పిల్లలు టైం టేబుల్ ప్రకారం గ్రంథాలయ పుస్తకాలను సద్వినియోగం చేసుకోనేలా చూడాలని కలెక్టర్ సూచించారు. లైబ్రరీకి సంబంధించి మెటీరియల్స్ గురించి డీకోటబుల్ బుక్స్ ఒకటవ తరగతి చదువుతున్నవిద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పుస్తకాల పంపిణీ, వినియోగం గురించి కలెక్టర్



వివరించారు. చిన్నారులు నాటక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అందించిన డి కోటబుల్ బుక్స్, పేరెంట్స్ క్యాలెండర్ ను కలెక్టర్ వల్లూరు క్రాంతి , డీఈవో వెంకటేశ్వర్లు, ఎంఈఓ భీమ్ సింగ్, ఎంపీడీవో హరి నందన్ రావు ,మండల ప్రత్యేక అధికారి రామాచారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తుకారం లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ పాఠశాల ఉపాధ్యాయులు సంతోష్ మ్మ, వినోద్ మనిత రాణి దేవిక లావణ్య రూమ్ టు రీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రవీణ్, తేజస్విని , లిటరసీ ఫెసిలిటేటర్ సంధ్య, విజయశ్రీ ,రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కొమరవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవము ఏర్పాట్లను పరిశీలించిన

### జిల్లా కలెక్టర్ ఏం .మను చౌదరి, పోలిస్ కమీషనర్ అనురాధ




సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఈనెల 29న శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం , జనవరి 9 నుండి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం రోజున జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ అనురాధ మరియు జిల్లా అధికారులతో కలిసి కళ్యాణం జరిగే తోట బావి, విఐపి దర్శనము, శీఘ్రదర్శనము,సాధారణ దర్శనము వీఐపీ పార్కింగ్, జనరల్ పార్కింగ్, బస్టాండ్,ఎల్లమ్మ టెంపుల్, నూతనంగా నిర్మిస్తున్న 50 గదుల సత్రాన్ని నూతనంగా నిర్మిస్తున్న క్యూ కాంప్లెక్స్ భవనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.,చేర్యాల, హైదరాబాద్, కరీంనగర్ సిద్దిపేట, బస్సులు ఆటోలు వెళ్లే రూట్ లను పరిశీలించారు. **ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ** స్వామివారి కళ్యాణం జరిగే తోటబావి వద్ద విఐపి దర్శనము సాధారణ దర్శనం గురించి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అన్నారు .బారికెట్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలని చెప్పారు.కళ్యాణం జరిగే ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను ప్రతిరోజు పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు లైటింగ్ గురించి అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని లైటింగ్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవద్దని ప్రజలకు ఇబ్బంది కలిగించే ట్రాన్స్ఫారంకు చుట్టూ ఫినిషింగ్ ఏర్పాటు చేయాలని ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులకు తెలిపారు. ఫైర్ సేఫ్టీ గురించి షాప్ యజమానులకు అవగాహన కల్పించాలని రాబోవు మూడు నెలలు బ్రహ్మోత్సవాలు జరుగుతున్న%శీ%దున అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు.విఐపి పార్కింగ్లో తగు ఏర్పాటు చేయాలి ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులు ఫైర్ సేఫ్టీ మెజర్స్ తీసుకొని ఎలాంటి సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు. షాప్స్ ముందర దుకాణాలు పెట్టి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా పెయింటింగ్ వేయించాలని ఆర్ అండ్ బి అధికారులకు తెలియజేశారు.వచ్చే భక్తులకు మంచినీటి సౌకర్యం 24%శ%7 కల్పించాలని ఆర్డబ్ల్యూ అధికారులకు సూచించారు. టెంపుల్ కు ఇరువైపులా స్టాప్ గేట్స్ ఏర్పాటు చేయాలని టెంపుల్ ఈఓకు చెప్పారు. వచ్చే భక్తులకు మెడికల్ ఎమర్జెన్సీ గురించి తాత్కాలికంగా స్టాల్స్ ఏర్పాటుచేసి మందులు అందుబాటులో చుకోవాలని డిఎంహెచ్ఓ కు సూచించారు. సౌండ్ సిస్టం ఇబ్బంది లేకుండా చూసుకోవాలని ఐ%డ% పి డిపార్ట్మెంట్ కు తెలిపారు. వచ్చే ఆర్టీసీ బస్సులను బస్టాండ్ లో నిలిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులకు తెలిపారు.వచ్చే భక్తుల గురించి మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. వచ్చే భక్తులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు ఈ నెల 25 లోపు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు చెప్పారు.డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఈనెల 29 శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, మరియు జనవరి 7 నుండి జరిగే బ్రహ్మోత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి భక్తులు పెద్ద ఎత్తున జాతరకు వచ్చే వారి గురించి అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. **పోలీస్ కమిషనర్ అనురాధ మాట్లాడుతూ** ఈనెల 29న శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవానికి మరియు జనవరి 9 నుండి జరిగే బ్రహ్మోత్సవాలకు ఏక్కడ



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, ఆలయ ఇఓ బాలాజీ, ఆలయ ప్రధానార్చకులు మల్లికార్జున్, విద్యుత్ శాఖ ఎస్ఇ చంద్రమోహన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఎక్సైజ్ సూపరింటిండెంట్ శ్రీనివాసమూర్తి, హుస్నాబాద్ ఏసిపి సతీష్, చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, డీపీఆర్ఓ రవికుమార్, పీఆర్ ఇఇ శ్రీనివాస్ రెడ్డి, ఐ%డ% పీఆర్ డిఇ భూపాల్ రెడ్డి, ఆర్%డ%బి డిఇ వెంకటేష్, ఆర్డబ్ల్యూఎస్, ఎండోమెంట్, అగ్నిమాపక తదితర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనకు ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..ఈ నెల 25 న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లా పర్యటన, మెదక్ చర్చ్ సందర్శన, పాపన్నపేట మండలం ఏడు-పాయల వనదుర్గ అమ్మవారి దర్శనం సందర్భంగా శుక్రవారం సంబంధిత అధికారులతో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లి మాట్లాడుతూ.. ఈ నెల 25 న రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మెదక్ చర్చి సందర్శన, ఏడుపాయల అమ్మవారి దర్శించుకోనున్నట్లు తెలిపారు. ప్రాంగణంలో ముఖ్యమంత్రి అమ్మవారిని దర్శించుకునే ప్రాంతం, పార్కింగ్ ప్రదేశాలు, ఎలి ప్యాడ్ ప్రదేశాలను పరిశీలించి ఏర్పాట్లపై తగు సూచనలు సలహాలు అందించారు.ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన

### - బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి



కోహెడ మేజర్ న్యూస్: బిఆర్ఎస్ నాయకులు రేవోజు సరోజన-రాజమౌళి కుమార్తె చి"హారిక చి"శ్రీనివాస్ ల వివాహ మహొత్సవానికి సింగరాయ ఫంక్షన్ హాల్లో జరుగగా నూతన వధూవరులను ఆశీర్వదించిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ తడుకల రాజిరెడ్డి,మాజీ ఎంపీపీ తిప్పారపు శ్రీకాంత్,సీనియర్ నాయకులు కొక్కుల సురేష్,అబ్దుల్ రహీం, మాజీ ఎంపీటీసీ తిప్పరపు నాగరాజు,కనుగారి బాల్ రెడ్డి,ఉల్లెంగుల లింగా చారి,తదితరులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు బందారం విద్యార్థులు ఎంపిక




కొండపాక మేజర్ న్యూస్.... సీఎం కప్ వాలీబాల్ పోటీల్లో కొండపాక మండలం బందారం పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం తెలిపారు.అండర్ 18 బాలుర విభాగంలో కొండపాక జట్టు ప్రథమ బహుమతి లభించిందని ఇందులో బందారం విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు రాగుల దినేష్, కిన్నెర, మహేష్ , తేజ ఎంపికైనట్టు తెలీకపారు.వాలీబాల్ అండర్ 18 బాలికల విభాగంలో కొండపాక జట్టు ద్వితీయ బహుమతి కైవసం చేసుకోగా ఇందులో బందారం విద్యార్థినిలు చింతల అనూష, బట్ట అక్షయ, బట్ట రాణి,కిన్నెర భవాని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపాడు. గెలుపొందిన విద్యార్థులను శుక్రవారం పాఠశాలలో అభినందించారు కార్యక్రమంలో కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నిమ్మ వెంకటరెడ్డి వి నర్సిరెడ్డి, ఎస్ బాల కనకయ్య, బి శ్రీనివాస్ రెడ్డి, పి భాగ్యలక్ష్మి, ఎం మల్లారెడ్డి, సిహెచ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

సూర్య
www.suryaa.com



# లగచర్ల రైతుల పోరాట పటిమ గొప్పది

● బెయిల్ పై రిలీజ్ అయిన 17 మంది రైతులు ● గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వినోద్ నాయక్



కొండాపూర్ మేజర్ న్యూస్:- లగచర్ల దాడి కేసులో సంగారెడ్డి జైల్లో 37 రోజులపాటు జ్యుడీషియల్ రిమాండ్ లో ఉన్న 17 మంది రైతులు శుక్రవారం జైలు నుండి ఉదయం విడుదలయ్యారు గిరిజన సంఘాల నాయకులు బి ఆర్ ఎస్ నేతలు వారికి స్వాగతం పలికారు లగచర్ల రైతుల పోరాట పటిమ గొప్పదని ఉమ్మడి మెదక్ జిల్లా గిరిజన సంక్షేమ సంఘం నాయకులు వినోద్ నాయక్ గిరిజన నాయకులతో కలిసి విడుదలైన రైతులకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయం చేసుకు నే అమాయక గిరిజన బిడ్డలను ప్రభుత్వం అన్యాయంగా జైలుకు పంపిందని రాష్ట్రం లో ఉన్న గిరిజన నాయకులు టిఆర్ఎస్ నాయకులు వారికి అండగా ఉండి పోరాటం చేస్తే ప్రభుత్వం వెనక్కి తగ్గిందని తెలిపారు రాష్ట్రంలో ఎక్కడ గిరిజనుల కు అన్యాయం జరిగిన తామంతా కలిసికట్టుగా పోరాడి తమ హక్కులను సాధించుకుంటామని తమ అస్తిత్వం కోసం ఎంతవరకైనా పోరాడుతామని తెలిపారు .

# నరసింహ కుటుంబానికి అండగా నిలుద్దాం

- మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి - కుటుంబాన్ని ఆదుకున్న అధికారులకు ధన్యవాదాలు



జిన్నారం మేజర్ న్యూస్:గత నవంబర్ నెలలో మృతి చెందిన బొల్లారం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ 30 లక్షల పరిహారాన్ని మంజూరు చేస్తామని తెలపడంపై బొల్లారం మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు ఆనంద్ కృష్ణారెడ్డి కమిషన్ చైర్మన్ తో పాటు జిల్లా అధికారులకు , మున్సిపల్ అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమస్య పరిష్కారానికి కృషి చేసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుడి కుటుంబానికి అండగా నిలవాల్సిన సమయం అన్నారు. కుటుంబానికి చెందాల్సిన బెనిఫిట్ లను త్వరలోనే అందజేయడం పట్ల ఆనంద్ కృష్ణారెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. శుక్రవారం కార్మికుడు లంబాడి నరసింహ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. కుటుంబానికి తమ సంపూర్ణ సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, బిజెపి నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ చారి, స్థానికులు పాల్గొన్నారు.

# వివాహ మరియు శుభ కార్యక్రమలల్లో నాయకులు

మునిపల్లి మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఖమ్మం పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కలాల్ వెంకటేశం కూతురు అశ్విని- నవీన్ నవ దంపతులను, అనంతరం గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్ కూతురు పుట్టు పంచల కార్యక్రమంలో అందోల్ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పైతర సాయికుమార్ లు స్థానిక నాయకులతో కలిసి పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివశంకర్, మండల మాజీ రైతుబంధు అధ్యక్షులు పరశురాంగౌడ్, బోడపల్లి మాజీ సర్పంచ్ బిందు రామకృష్ణ, మండల నాయకులు హైద్లాలాపురం బక్కన్న, చిలపల్లి నాగేష్, బోడపల్లి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు బసవరాజ్ బుర్ర సురేష్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

## డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి అభిషేకం

సంగారెడ్డి మేజర్ న్యూస్ : పార్లమెంట్ లో భారతరత్న డా:అంబేద్కర్ ను అవమానించేల మాట్లాడిన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా వైఖరిని నిరసిస్తూ పాత బస్టాండ్ వద్ద ఉన్న %దీ=% అంబేద్కర్ విగ్రహానికి అభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి తోపాజి అనంతకిషన్, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి కూన సంతోష్ లు మాట్లాడుతూ






రాజ్యాంగ కర్త బాబాసాహెబ్ డా అంబేద్కర్ ను రాజ్యసభలో అవమానకరంగా మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా ను వెంటనే పదవిలో నుండి తొలగించాలని వెంటనే దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు...ఈనిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు నాగరాజు అమీర్ బేగ్ ప్రదీప్ మరియు నాయకులు రవినాథ్, నవాజ్,కిరణ్ గౌడ్,యాదగిరి, కసిని రాజు, రాజంపేట శ్రీనివాస్, చంద్రికకరుణాకర్,శ్రీశైలం యాదవ్, సంతోష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

# ఆటో డ్రైవర్ల ముందస్తు అరెస్ట్

ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని. ధర్నాకు బయలుదేరిన ఆటో డ్రైవర్స్



కొల్చారం మేజర్ న్యూస్ ఆటో డ్రైవర్ల ముందస్తు అరెస్టు చేసిన కొల్చారం పోలీస్ రేవంత్ రెడ్డి ఆరు గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చారు ఫ్రీ ఆర్టిసి పెట్టడంతో ఆటో డ్రైవర్లు ఆగమైపోయారు. రోజంతా రోడ్లపై ఆటోను తిప్పిన డీజిల్ పైసలు కూడా రావట్లేదని. రేవంత్ రెడ్డి ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీ ప్రతి ఆటో డ్రైవర్ కి సంవత్సరానికి 12000 రూపాయలు ఆటో డ్రైవర్లకి ఇస్తానని మాట చెప్పి తప్పుతున్నారని . శుక్రవారం రోజున హైదరాబాద్ ఇంద్ర పార్క్ లో ధర్నాకు బయలుదేరిన ఆటో డ్రైవర్లను మందస్తు అరెస్టు చేశారు. ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఆటో డ్రైవర్ల జీవితాలు ఆగమైపోయాయని. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండాలని ఆటో డ్రైవర్ల జీవితాలకు న్యాయం చేయాలని తెలిపారు.

# గుమ్మడిదలను మున్సిపాలిటీగా మార్చకండి




గుమ్మడిదల మేజర్ న్యూస్:గుమ్మడిదల మండలం రైతు సంఘం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతులు మాట్లాడారు. వ్యవసాయ ఆధారిత మండలం గా గుమ్మడిదల నియోజకవర్గం లో ప్రసిద్ధి చెందిందని తెలిపారు. మున్సిపాలిటీగా మారిస్తే అధిక మొత్తంలో వ్యవసాయ భూమి కోల్పోవడం రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన మున్సిపాలిటీ నిర్ణయాన్ని మార్చుకొని రైతులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. గుమ్మడిదలను మండలం గానే కొనసాగించాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు..

# అక్రమ నిర్మాణాలపై కొరడా




జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపల్ పరిధిలో విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ సిబ్బంది హెచ్చరించారు.శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని వైయస్సార్ కాలనీ 284 సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ పార్కులో గుర్తు తెలియని వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా ఎసిసి గదిని నిర్మించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ జెసిబి తో కూల్చివేతలు చేశారు.నిబంధనలు ఉల్లంఘించి ప్రభుత్వ భూమి లో అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది నవీన్ , స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు, బడుగు బలహీనవర్గాల దేవుడు అంబేద్కర్

అక్బర్ పేట భూంపల్లి మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడుతూ పేదలు, బడుగు బలహీనవర్గాల ప్రజలు అంబేద్కర్ ను దేవుడుగా కొలుస్తారని తెలిపారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్ పైన చేసిన వ్యాఖ్యలు దురదృష్టకరమని, రాజ్యాంగం కల్పించిన పదవిలో ఉండి ఆ విధంగా మాట్లాడితే అమిత్ షా ను చూసి దేశ ప్రజలు సిగ్గుపడుతున్నారని తెలిపారు. తక్షణమే అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పి, తన యొక్క మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి బిజెపి నాయకులకు అంబేద్కర్ గారు రచించిన రాజ్యాంగం వారికి మింగుడు పడదని అందుకే పది సంవత్సరాలు అధికారంలో ఉండి రాజ్యాంగాన్ని మారుస్తామని చెప్పి ఎలక్షన్లోకి వచ్చిన వారికి దేశ ప్రజలు సీట్లు తగ్గించిన విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలియజేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా రాజ్యాంగాన్ని మార్చాల్సిందే అని చెప్పిన కేసీఆర్ ని మార్చిన విజ్ఞులు




తెలంగాణ ప్రజలని తెలిపారు. రానున్న రోజుల్లో బిజెపి పార్టీకి బుద్ధి చెప్పడానికి దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉత్తం నరేష్, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, జీడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా శాఖల సహకారంతో జీవన నైపుణ్యాలపై శిక్షకులకు (టిఒటి) శిక్షణ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..మెదక్: ప్లాన్ ఇండియా - సార్థక్ ప్రాజెక్ట్ వారు జిల్లా విద్యా శాఖ మరియు జిల్లా సంక్షేమ శాఖ సహకారంతో, జీవన నైపుణ్యాల మీద శిక్షకుల శిక్షణ (టిఒటి) కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమం లో జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ (డిసిపియు) , చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ (సిసిఐ), సఖి వన్ స్టాప్ సెంటర్, నుండీ సిబ్బంది, మరియు ఐదు మండలాల (మెదక్, హవేలీ గణ్పూర్, శంకరంపేట్-ఆర్, రామాయంపేట, కౌడిపల్లి) పాఠశాలల నుండి ఉపాధ్యాయులతో కలిపి మొత్తం 36 మంది పాల్గొనడం జరిగింది. జీవన నైపుణ్యాల విద్యను సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన నైపుణ్యాలు ఈ శిక్షణ ద్వారా పార్టిసిపంట్స్ నేర్చుకోవడం జరిగిందిప్లాన్ ఇండియా ఈ శిక్షణ ద్వారా ఒక రిసోర్స్ సముదాయాన్ని పెంపొందించింది ఈ శిక్షణ పొందిన వారు మాస్టర్ ట్రైనర్లుగా వ్యవహరిస్తరు , ఈ శిక్షణ పొందిన వారు వారి సంస్థలలో ఈ అభ్యాసాలను పిల్లలకు మరింత విస్తృతంగా బోధిస్తారు, మరల పిల్లలకు బోధించే క్రమంలో జీవిత నైపుణ్యాలను మెరుగుపరచడానికి, పిల్లలను శక్తివంతం చేయుటకు వీరు ప్రయత్నిస్తారు. పిల్లలు వారి జీవితంలో సమస్యలను సమర్థవంతంగా ఎదురుకోవడానికి, తెలివైన నిర్ణయాలు తీసుకోవడానికి మరియు స్వావలంబన గల వ్యక్తులుగా తీర్చిదిద్దటానికి ఈ శిక్షణ ఎంతగానో ఉపాయగపడుతుంది .ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ (డిఇఒ) ప్రొఫెసర్ డి. రాధా కిషన్ గారు, డిస్ట్రిక్ట్ వెల్ఫేర్ ఆఫీసర్ (డిడబ్ల్యుఒ) శ్రీమతి హైమవతి గారు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డిసిపిఒ) కే. కరుణ షీలా , మరియు అకాడెమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఎఎంఒ) సుదర్శన మూర్తి పాల్గొన్నారు. డిఇఒ ప్రొఫెసర్ డి. రాధా కిషన్ మాట్లాడుతూ జీవిత నైపుణ్యాల శిక్షణ యొక్క ప్రాముఖ్యతని తెలియచేసారు మరియు జిల్లాలోని ఇతర మండలాలకు కూడా ఈ శిక్షణను విస్తరించడంలో డిపార్ట్మెంట్ కి మద్దతు ఇవ్వాలని ప్లాన్ ఇండియా కు సూచించారు. శిక్షణ పొందినవారు ప్రస్తుత పిల్లల అభివృద్ధి పాఠ్యాంశాల్లో మరియు అనుబంధ కార్యకలాపాల్లో ఈ శిక్షణను అర్థవంతంగా విలీనం అయ్యేలా చూడాలని ఆయన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సూచించారు. డిడబ్ల్యుఒ హైమవతి మాట్లాడుతూ, “ఈ రకమైన నైపుణ్య పెంపుదల కార్యక్రమాలు సమాజ స్థాయి సమూహాలకు తీసుకువెళ్లాలని సూచించారు, అందుకు సమిష్టి కృషి అవసరమని తెలియచేసారు , ఈ శిక్షణ ప్రయత్నం చాలా అబినందననీయం ఎందుకంటే ఇది పిల్లల సాధికారతకు వీలు కల్పించే వాతావరణాన్ని సృష్టించడానికి, వివిధ పిల్లల రక్షణ విభాగాల మధ్య కలయికకు అవకాశాలను సృష్టిస్తోందని ఆమె తెలియచేసారు”సుదర్శన్ మూర్తి మాట్లాడుతూ “ఇది చాలా మంచి కార్యక్రమం మరియు ఉపాధ్యాయులు జీవిత నైపుణ్యాలను బలోపేతం చేయుట కోసం ఇక్కడ నేర్చుకున్న శిక్షణను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్ళాలి అని పేర్కొన్నారు. లైఫ్ స్కిల్స్ ఎడ్యుకేషన్ పై టిఒటిని నిర్వహించినందుకు ప్లాన్ ఇండియా సార్థక్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ (డిసిపిఒ) కే. కరుణ షీలా మాట్లాడుతూ కౌన్సెలింగ్ ప్రక్రియ సమయంలో ఈ శిక్షణ చాలా ప్రయోజనకరంగా ఉంటుందని మరియు పాల్గొనే వారందరూ పూర్తి మూడు రోజుల శిక్షణ హాజరు కావాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ శిక్షణ ను సమర్థవంతంగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. ఈ శిక్షణ జిల్లాలో సురక్షితమైన మరియు మరింత సహాయకమైన పిల్లల రక్షణ వ్యవస్థను పెంపొందించడానికి దోహదపడుతుంది.ప్లాన్ ఇండియా సంస్థ నుండి, సీనియర్ టెక్నికల్ అడ్వైజర్ మనాబ్ రే మరియు సీనియర్ ప్రాజెక్ట్ లీడ్ సుధీర్ కుమార్ రాయ్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ పచ్చిమట్లా రాహుల్, ప్రాజెక్ట్ ఆఫీసర్ సుజాత రాజ్, సోషల్ వర్కర్స్ జె. వెంకటేశ్వర్లు, కే. భార్గవి, బి.మంజుల ఈ కార్యక్రమంలో పాల్గొనటం జరిగింది, నళిని గోటేటి (సైకాలజిస్ట్, లైఫ్ స్కిల్స్ కోచ్ మరియు సేఫ్టీ స్కిల్స్ ట్రైనర్) ఈ శిక్షణను అందించారు.

# విజయవంతంగా 1974 డిగ్రీ పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సంబరాలు

## కళాశాలకు,విద్యార్థులకు బాసటగా ఉంటామన్న పూర్వ విద్యార్థులు




సిద్దిపేట:మేజర్ న్యూస్:తమతో పాటు చదువుకున్న తోటి విద్యార్థులను,తమకు విద్యాబుద్ధులు నేర్పిన అధ్యాపకులను, బోధనా సిబ్బందిని ఇలా కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల 1974 డిగ్రీ పూర్వ విద్యార్థులు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1974లో డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు శుక్రవారం తాము చదువుకున్న డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో యాభై సంవత్సరాల సందర్భంగా స్వర్ణోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వర్ణోత్సవ సంబరాల వేదిక కమిటీ సభ్యులు హరిచంద్ర,అమ్మన చంద్రారెడ్డి,మహిపాల్ రెడ్డి,గణేష్ ల ఆధ్వర్యంలో కొనసాగిన సభా సమావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.జి.సునిత అధ్యక్షత వహించారు.

కళాశాల ప్రిన్సిపాల్ సునీతకు పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు స్వర్ణోత్సవ కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు పూర్వ విద్యార్థులు.అనంతరం వారు మాట్లాడుతూ తాము చదువుకున్న కళాశాల గురించి వారికి ఆ స్థాయి సౌకర్యాలు కల్పించడానికి కృషి చేసిన నాటి ప్రముఖులను స్మరించుకుంటూ తమకు విద్యాబోధన చేసిన గురువులను సన్మానించుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా తరలివచ్చిన పూర్వ విద్యార్థులు వివిధ రంగాల్లో,వివిధ స్థాయిలో స్థిరపడ్డామని పూర్వ విద్యార్థులు తమ తమ కళాశాల తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు.తమ కళాశాలకు,నేటి విద్యార్థి లోకానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ముందుకు వచ్చారు.కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి జ్ఞాపికలు బహుకరించారు.

# అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు

## స్థానికులు పిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

## మాముళ్లః మత్తులో మున్సిపల్ యంత్రాంగం



జిన్నారం మేజర్ న్యూస్:అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి.బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబర్ 278 గాంధీ నగర్ లో 120 గజాల స్థలం లో ఎలాంటి అనుమతులు తీసుకోకుండా ఇంటి నిర్మాణం చేపట్టారు.సదరు వ్యక్తి మరో ముప్పై గజాల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని మెయిన్ రోడ్ ఆనుకుని ఇంటి నిర్మాణం చేపట్టారు.నిత్యం అధికారులు ఇదే రహదారి గుండా రాక పోకలు సాగిస్తున్నా వారికి ఈ అక్రమ నిర్మాణాలు కనపడుట లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాముళ్ల మత్తులో జోగుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు సర్వత్రా కోరుతున్నారు. ఈ అక్రమ నిర్మాణం పై బసవరాజు, స్థానికు లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన బొల్లారం లో అనుమతులు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి.ప్రభుత్వ స్థలాన్ని సైతం కబ్జా చేసి నిర్మాణాలు చేస్తున్నారు.ఈ విషయమై మున్సిపల్ టౌన్ ప్లానింగ్ సిబ్బందికి పిర్యాదు చేసిన పట్టించుకున్న పాపాన పోలేదని అక్రమ నిర్మాణాలు పై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# సిపి కి మహా ప్రసాదం అందజేత



సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్: ఈనెల 29 నాడు శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణోత్సవం సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి బాలాజీ శర్మ, ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, సూపరిడెంట్ సురేందర్ రెడ్డి, ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ధర్మకర్తల మండల సభ్యులు మామిడాల లక్ష్మి అల్లం, శ్రీనివాస్, చిగిరి కొమురయ్య, అర్చకులు చిన్న మల్లికార్జున్, భాస్కర్, బసవేశ్వర్, పోలీస్ కమిషనర్ అనురాధ ను శుక్రవారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి దేవుని కళ్యాణ పత్రిక తో పాటు మహా ప్రసాదం అందజేసినారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన

## డిసిసి ప్రధాన కార్యదర్శి పి.చంద్రశేఖర్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల శాఖపూర్ గ్రామనికి చెందిన సమ్మి ఎల్లయ్య కుమారుడి వివాహ వేడుకల్లో శుక్రవారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల.చంద్రశేఖర్ రెడ్డి ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపిటిసి లింగారెడ్డి రాధకిషన్ జల శంకర్ నారాయణ గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సీఎం కప్ క్రీడా పోటీల్లో శనిగరం విద్యార్థుల ప్రతిభ



కోహెడ మేజర్ న్యూస్ :సిద్దిపేట డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా శనిగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినీలు కరాటే పోటీల్లో జిల్లా స్థాయి ప్రథమ,ద్వితీయ స్థానాల్లో 9వ తరగతి విద్యార్థులు టి.శ్రీనిధి,సిహెచ్.అంజలి లు విజేతలుగా నిలిచారు.టి.శ్రీనిధికి గోల్డ్ మెడలను అదేవిధంగా సిహెచ్.అంజలికి సిల్వర్ మెడల్ లను జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి చేతులమీదుగా అందుకున్నారు.ఇద్దరు అమ్మాయిలు ఆత్మ రక్షణకు సంబంధించిన కరాటే పోటీల్లో ప్రథమ,ద్వితీయ స్థానాల్లో నిలవడం పట్ల గర్వంగా ఉందని పాఠశాలప్రధానోపాధ్యాయురాలు ఎవ్. నరళ,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రశంసిస్తూ పాఠశాలలో సతుకరించారు.ఈ విద్యార్థులకు పాఠశాలలో "రాణి లక్ష్మీ బాయి ఆత్మరక్ష" పథకం కింద శిక్షణను ఇచ్చిన ఎం.వంశీ ని అభినందించారు.

# గంజాయి మత్తు పదార్థాలపై పటిష్టమైన పోలీస్ నిఘ

**- నార్కోటిక్ డ్రగ్స్ అనుమానాస్పద ప్రాంతాల్లో డాగ్స్ స్క్వాడ్ తనిఖీలు - తల్లిదండ్రులు పిల్లల వ్యవహార శైలిని గమనించాలి : ఎస్ఐ. పి.శ్రీనివాస్**



కుకునూర్ పల్లి, మేజర్ న్యూస్: గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ.శ్రీనివాస్ తెలిపారు.కుకునూరు పల్లి మండల కేంద్రంలో శుక్రవారం నార్కోటిక్ డాగ్స్ అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ.శ్రీనివాస్ మాట్లాడుతూ. పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు డ్రగ్స్ మత్తు పదార్థాల గురించి నార్కోటిక్స్ డాగ్స్ తో కిరాణా షాప్ పాన్ డబ్బాల్లో ఇతరత్రా అనుమానస్పద ప్రదేశాల్లో డ్రగ్స్ మత్తు పదార్థాల గురించి తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు.మత్తు పదార్థాలు కలిగిన చాక్లెట్లు ఎవరైనా అక్రమంగా రవాణా చేసిన షాపుల్లో అమ్మిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన విక్రయించిన వెంటనే 100కు లేదా నార్కోటిక్స్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ కు 1908 లేదా కుకునూరు పల్లి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ డాగ్స్ స్క్వాడ్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ మరియు దుర్గ భవాని మాత మందిర్ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి





నిజాంపేట్ మేజర్ న్యూస్: నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్ మండల్ పంచాయతీ పరిధిలోని మాణిక్ నాయక్ తండలో సేవాలాల్ మహారాజ్ మరియు దుర్గ భవాని మాత మందిరం కోసం శుక్రవారం భూమి పూజ చేసి ప్రారంభించిన డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి అలాగే కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి పూజ్యశ్రీ సంగ్రామ్ మహారాజ్ ముందుగా తాండ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ సర్పంచ్ మాణిక్ రెడ్డి భీమ్ రావు నాయక్ బంగారు రాజు రాధా కిషన్ జల శంకర్ సాయిలు తండ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి ఆత్మహత్య



గుమ్మడిదల మేజర్ న్యూస్:ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గుమ్మడిదలా పోలీస్ స్టేషన్ పరిధిలోని బొంతపల్లి పారిశ్రామిక వాడలో చోటుచేసుకుంది. పోలీసులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... మెదక్ జిల్లాకు చెందిన పిచ్చకుంట్ల బుజ్జి ఇద్దరు పిల్లలతో బొంతపల్లి పారిశ్రామిక వాడకు వచ్చి జీవనం సాగిస్తోంది. కూతురుకు పెళ్లి చేసింది. కొడుకు సురేష్ (19) తల్లితో కలిసి ఉంటున్నాడు. ఖాళీగా ఉండకుండా పని చేయాలని తల్లి కొడుకుతో చెప్పింది. రెండు నెలల క్రితం లింగంపల్లిలో ఉ ండే నా తమ్ముడు కుమార్ వద్దకు వెళ్లి అక్కడే ఉన్నాడు. ఈనెల 18వ తేదీన తిరిగి బొంతపల్లి కి వచ్చాడు. పనిచేయకుండా ఖాళీగా తిరగకు అని మందలించాను. ఏదైనా పని చూసుకుంటాలే అన్నాడు. అదే రోజు రాత్రి మద్యం సేవించి ఇంటికి వచ్చాడు. ఇద్దరం కలిసి భోజనం చేశాం. అనంతరం నేను బాత్రూంకని వెళ్ళాను. వచ్చి చూసేసరికి తలుపులు లోపలి నుంచి గడియ పెట్టి మూసి ఉన్నాయి. వెంటనే పక్కనే ఉన్న నా మరదలు విమలను పిలిచి తలుపులు గడ్డపారతో పగలగొట్టగా ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్చెరువు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి తల్లి ఫిర్యాదు మేరకు గుమ్మడిదల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# కేజిబివి,సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



సిద్దిపేట:మేజర్ న్యూస్: సిద్దిపేట డివిజన్లోని కేజీబివి,సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యా బోధన జరిగే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సిద్దిపేట పట్టణ కార్యదర్శి బత్తుల అభిషేక్ భాను మాట్లాడుతూ మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అంటే ఇదేనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అంటూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.రాష్ట్రంలో చూసుకుంటే అనేక మంది విద్యార్థినిలు విద్యా బోధన అందక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు.ప్రస్తుతం సిద్దిపేట డివిజన్లో ఉన్న కేజీబివి హాస్టల్ సందర్శించగా అనేక మంది విద్యార్థినిలు భాధపడుతూ ఇంకా మూడు నెలల్లో పదో తరగతి పరీక్షలు వస్తాయని ఈ సమయంలో తమ గురువులు వాళ్ల సమస్యపై సమ్మె చేస్తున్నారని ఆ సమ్మె గత పది రోజుల నుండి కొనసాగుతున్న కారణంగా తాము చదువుకోలేక పోతున్నామని ఎంతో బాధపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయంపై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి విద్యార్థులకు మంచి విద్యను అందించే విధంగా బోధనా సిబ్బందిని అందుబాటులోకి తీసుకొచ్చే విధంగా ఆ బోధనా సిబ్బంది యొక్క సమస్యలు పరిష్కరించాలని కోరారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

టేక్మాల్. సూర్య మేజర్ న్యూస్ . సీసీ రోడ్డు పనులు ప్రారంభం: టేక్మాల్ మండల కేంద్రంలోని గాంధీభవన్ నుండి మార్కెట్ వరకు గల రోడ్డు అధ్వానంగా మారడంతో ప్రజల ఇబ్బందులు గుర్తించి మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి దృష్టికి తీసుకెళ్లగా, మంత్రిగారు వెంటనే స్పందించి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 25 లక్షలు మంజూరు చేశారు.ఈ సందర్భంగా టేక్మాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ గారు మాట్లాడుతూ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తు సిసి రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో టేక్మాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భక్తుల కిషోర్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఆశిలిసాగర్, మండల మాజీ కోఆప్షన్ షేక్ మజార్, మాజీ ఉపసర్పంచ్ శివమల్లయ్య, నాగులపల్లి శివగౌడ్, ఈవో రాకేష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాములు, సల్ల అనిల్, సాయి శేషు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ బిల్లులను సకాలంలో చెల్లించాలి

## తూప్రాన్ ఏడి శ్రీనివాస్



తూప్రాన్ మేజర్ న్యూస్: విద్యుత్ బకాయి బిల్లులను వెంటనే చెల్లించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని తూప్రాన్ ఏడిఈ శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తూప్రాన్ మనోహరాబాద్ మండలాల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలు, మొండిపద్దులు వెంటనే చెల్లించి, విద్యుత్ సేవలకు అంతరాయం కలవకుండా చూసుకోవాలని ఆయన అన్నారు. విద్యుత్ సంబంధిత సమస్యలు ఏమైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేస్తారని తూప్రాన్ విద్యుత్ శాఖ ఎడిఈ శ్రీనివాస్ తెలిపారు.

# సురేష్‌ని సన్మానించిన లింగారావు




కొండపాక మేజర్ న్యూస్.... రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ నాలుగు లో ఉద్యోగం సంపాదించిన రాశుల సురేష్ ను కొండపాక మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాస రీ లింగారావు శుక్రవారం ఘనంగా సన్మానించారు మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన సురేష్ గ్రూప్ ఫోర్త్ లో ఉద్యోగం సంపాదించి వారి తల్లిదండ్రుల ఆశయాన్ని నెరవేర్చాలని లింగారావు అన్నారు గ్రామంలోని యువత కూడా సురేష్ ఆదర్శంగా తీసుకుని ప్రతి యువకుడు కష్టపడి చదివి ఉన్నత ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఆయన అన్నారు యువత చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మద్యానికి డ్రగ్స్ ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువతకు సూచించారు మీ తల్లిదండ్రుల ఆచార్య మేరకు కష్టపడి చదివి వారి పేరు నిలిచేలా మంచి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని వార్తలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ సిద్దులు కనకయ్య సంజీవ్ ప్రవీణ్ కుమార్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# మతిస్థిమితం లేని బాలుడు ఆటో నుంచి దూకి మృతి



రేగోడు మేజర్ న్యూస్: మతిస్థిమితం లేని బాలుడు ఆటో నుంచి కిందికి దూకి మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ పోచయ్య శుక్రవారం తెలిపారు. ఎస్సై మాట్లాడుతూ మండలంలోని కొత్వాన్ పల్లి తండాకు చెందిన శ్రీకాంత్ (12)కు మతిస్థిమితం లేదు. ఈనెల 19న మధ్యాహ్నం సుమారు మూడు గంటలకు తండా నుంచి కొత్వానపల్లికి వచ్చాడు. తిరుగు ప్రయాణంలో అదేరోజు తండాకు సాయంత్రం 4 గంటల 15 నిమిషాలకు గుర్తు తెలియని ఆటోలో వెనుకాలో ఎక్కి ప్రయాణిస్తుండగా ఆటో నుంచి కిందికి దూకడంతో తలకు బలమైన గాయాలు అయ్యాయి. జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ అదే రోజు సాయంత్రం మృతిచెందాడని చెప్పారు. మృతుడి తండ్రి శ్రీనునాయక్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# లక్టారం గ్రామంలో సెంట్రల్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు




పటాన్ చెరు మేజర్ న్యూస్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఎన్ ఎస్-ఎస్ అరే సెల్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ని స్థానిక ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరువులోని అమేధా హాస్పిటల్స్ డాక్టర్స్ రవి మరియు రాజేంద్ర లు గ్రామంలోని వృద్ధులను, అస్వస్థత లో ఉన్నటువంటి మహిళలను, స్కూల్ విద్యార్థులను ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను పరీక్ష నిర్వహించి మందులను సరఫరా చేశారు. అదేవిధంగా సాత్విక్ రూరల్ అండ్ యూత్ ఇంటిగ్రేటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రెగ్నెంట్ మహిళలకు రక్తహీనత ఉన్నటువంటి విద్యార్థులకు మరియు వృద్ధులకు పోషక ఆహారాన్ని ఉచితంగా సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రాజమాత ఫౌండేషన్ నిర్వాహకులు ఉదయ్ కుమార్ రెడ్డి అదేవిధంగా జనం కోసం మనం ఫౌండేషన్ నిర్వాహకులు హరికృష్ణ శశికళ పాల్గొని నిర్వహణ ఏర్పాట్లను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రొఫెసర్ భీమ్ సింగ్ మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ బి కృష్ణయ్య పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి సహకార అందించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయకృష్ణకు హరికృష్ణ కి ఎన్ విశ్వనాథ్ కి ఉదయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మంజీర పాఠశాలలో ట్రెడిషనల్ డే ఘనంగా నిర్వహించారు

రామాయంపేట మేజర్ న్యూస్ : మంజీరా పాఠశాలలో ట్రెడిషనల్ డే ను నిర్వహించడం జరిగిందని మంజీరా పాఠశాల ఉపాధ్యాయురాలు వాసవి మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి వేరువేరుగా ఉన్న అన్ని మతాలు వర్ణాలు కులాల సమష్టి కలయిక. భారతదేశంలో భిన్న సంస్కృతుల ఏకత్వం. భారతదేశంలోని వివిధ భాషలు మతాలు ,సంగీతం నృత్యం ,ఆహారం, నిర్మాణ కళ ,ఆచారాలు వ్యవహారాలు దేశంలో ఒక ప్రాంతానికి భిన్నంగా ఉంటాయి. భారతీయ సంస్కృతి అనేది ఒక సంస్కృతుల సమ్మేళనంగా పిలువబడుతుంది భారతదేశం 29 రాష్ట్రాలలో అనేక రకాల సాంస్కృతిక మరియు సాంప్రదాయ










ఉనికిని కలిగి ఉంది. ఇవేగాక పురాణ గ్రంథాలు ,ఇతిహాసాలు వీటి పైన మన చరిత్ర ఆధారపడి ఉంది .అదే కాకుండా భారతీయ దుస్తులు చాలామంది విదేశీయులకు పూజ్యమైనవి స్త్రీ చీరకట్టుకోవడం జాతికే గర్వకారణం చీర నమ్రత మరియు ఉద్యమ స్వేచ్ఛను నిర్వహించడానికి అనుమతిస్తుంది. పురుషుల ధోతి గౌరవప్రదాయకం. భారతీయ కళలు చాలా గొప్పవి. భారతదేశంలో ప్రతి సంవత్సరం 20 –30 పండగలు జరుపుకుంటారు. ఉమ్మడి కుటుంబ వ్యవస్థ లోనే ఉన్నారు. ఇంట్లో తాత ముత్తాతలు నాయనమ్మలు, అత్తలు, మామలు, నానమ్మ ,అక్కా చెల్లె అందరూ కలిసిమెలిసి ప్రేమ ఆప్యాయతలను పంచుకోవడం అనే కుటుంబ వ్యవస్థను పాటిస్తున్నారు .భాషా వేరైన భావాలు అందరివి ఒకటే. మనమందరం ఒకటే అని చెప్పడానికి మన తెలుగు రాష్ట్రాలలో ఒక్కో రాష్ట్రంలో ఒక్కో పేరుతో పండుగలను జరుపుకుంటారు. మహారాష్ట్రలో గుడి పడవ అనే పండగ పంట పండగగా చెప్పుకుంటారు. హిందూ క్యాలెండర్ యొక్క కొత్త సంవత్సరం రోజున మొదలవుతుంది. గణేష్ చతుర్థి వేడుకలు కూడా ఇక్కడ ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. కుల పేద ధనిక అనే భేదాలు లేకుండా అందరూ సమానంగా జరుపుకునే ఉత్సవం. జనన జీవితం మరియు మరణ చక్రం కూడా దీనిని సూచిస్తుంది. తమిళనాడులో ఘనంగా పొంగల్ వేడుకలు జల్లికట్టు జోరు తమిళనాడులో నాలుగు రోజుల పాటు జరుపుకునే పండగ మొదటి రోజు భోగి పొంగల్, రెండవ రోజు తాయి పొంగల్, మూడవరోజు మట్టు పొంగల్ ,నాలుగవ రోజు కనుమ పొంగల్ కొత్త బియ్యంతో నైవేద్యం చేసి దేవతలకు సమర్పిస్తారు. గుజరాత్ లో కృష్ణ జన్మాష్టమి అర్ధరాత్రి పసిపాప కృష్ణుడు విగ్రహానికి స్నానం చేయించి పూలల్లో ఉంచి పూజలు చేస్తారు అభ్యంగన స్నానం ప్రార్ధనలు పూజలు, కృష్ణునికి సమర్పించిన ఆహారంతో ఉపవాసాన్ని విరమిస్తారు. నృత్యాలు పాటలు భక్తి గీతాలతో అందరినీ అలరిస్తారు. పంజాబ్ లోహి సిక్కులకు మరియు పంజాబీలకు కొత్త సంవత్సర ప్రారంభం. వసంతోత్సవం పంట పండగ వైశాఖమాసం మొదటి రోజున ఈ పండుగను జరుపుకుంటారు. ప్రకృతికి కృతజ్ఞతలు తెలుపుతూ చేసే శుభ సూచక రాజస్థాన్ – గంగేర్ వసంతకాలం. వైవాహిక విశ్వసనీయత దాంపత్య ఆశీర్వాదం, సంతానం వంటి వాటిని గౌరవిస్తుంది. అవివాహిత స్త్రీలు మంచి భర్తను పొందాలని వివాహిత స్త్రీలు భర్తల క్షేమం కోసం ఆరోగ్యం దీర్ఘాయువు కోసం అమ్మవారిని పూజిస్తారు . కేరళ –ఓనమ్ దక్షిణ భారత దేశ రాష్ట్రమైన కేరళలో అతిపెద్ద పండుగ మలయాళీ కాలగమనంలో చింగం అనే నెలతో ప్రారంభమవుతుంది. పది రోజులపాటు ఈ పండుగ జరుపుకుంటారు. చక్కది పూలమాలలు భోజనం సర్వాకారపు పడవ,కై కొట్టికలి నృత్యం .ఓనం కేరళలోని వ్యవసాయ పండుగ . లోహిరి హర్యానా ,పంజాబ్ రాష్ట్రాలు చేసుకుంటారు .హెూలిక ,హెూలీ తోబుట్టువులు వీరిద్దరూ మంటలో పడి చనిపోవడంతో లోహిరి బ్రతుకుతాడు ఆ ఆనందంతో చేసుకునే పండగ లోహిరీ పండగ. కుంభమేళా హిందువులు అనేకమంది ఒక ప్రాంతానికి చేరుకునే యాత్ర నాలుగు సంవత్సరాలకు ఒకసారి అర్ధ కుంభమేళా 6 సంవత్సరాలకు అని హరిద్వార్లో లేక ప్రయాగంలో జరుగుతుంది. పూర్ణకుంభం 12 సంవత్సరాలకు ఒకసారి జరుగుతుంది. బొమ్మల కొలువు పెట్టడం అమ్మవారికి తొమ్మిది రోజులు తొమ్మిది అవతారాలు నైవేద్యాలు సమర్పించడం రావణాసురునివధించడం బొమ్మల కొలువు పెళ్ళికాని అమ్మాయిలు ఏర్పాటు చేసుకొని చెక్క మెట్లపై బొమ్మలను అందంగా అలంకరించుకోవడం పౌరాణిక కథలు వర్ణించే సంప్రదాయ మార్గం. ఇవన్నీ వివిధ రాష్ట్రాల పండగలను విద్యార్థిని విద్యార్థులు ఆ రాష్ట్రాలకు సంబంధించిన దుస్తులను అలంకరించుకొని రావడం చక్కని నృత్యాలతో అందరినీ ఆకట్టుకోవడం జరిగింది పూర్వకాలంలో ఆడుకునేటటువంటి ఆటలను కూడా పచ్చీస్, ఓన గుంటలు కచ్చకాయలు ,అష్ట చమ్మ ,పుంజితం చిర్రగోన ఇలాంటి వాటిని విద్యార్థులకు చూపించడం జరిగింది. వీటి వలన విద్యార్థులకు మానసిక నైపుణ్యం పెరుగుతున్నది అవగాహన చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జితేందర్ రెడ్డి వాసవి ప్రిన్సిపల్ సురేష్ మౌనిక మీనా శ్రావణి శ్రీశైలం సంధ్య భావన ప్రసన్న స్వాతి పాల్గొన్నారు.

## అమితషా ను వెంటనే క్యాబినెట్ నుండి బర్తరప్ చేయాలి



దుబ్బాక అర్సి. దుబ్బాక మేజర్ న్యూస్:మున్సిపాలిటీ దుబ్బాక మండల కేంద్రంలో శుక్రవారం జాతీయ మాల మానాడు దుబ్బాక అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ ను పార్లమెంట్లో అవహేళన చేస్తూ మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మాత్యులు అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుంచి భర్తరప్ చేయాలని మాల సంఘాలుగా డిమాండ్ చేశారు.మోడీ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవహేలన పెడుతుంటే వారి మంత్రివర్గంలో ఉన్న కేంద్ర మంత్రులు అమీషాను బర్తరపు చేసేలా మంత్రులు మోడీ పై ఒత్తిడి తెచ్చేలా కృషి చేయాలని మాల మహానాడు డిమాండ్ చేస్తుందన్నారు. .ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాల్వ లింగం జాతీయ మాల మహానాడు రాష్ట్ర పోలేటి బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు స్థానిక కౌన్సిలర్లు ఆస యాదగిరి ఆశ స్వామి ఇల్లందుల శ్రీనివాస్ కోపరేటివ్ వైస్ చైర్మన్ కాల్వ నరేష్ తునికి సురేష్ ఆస ప్రభాకర్ మాదుగుల ఎల్లం ఆస వినోద్ కాలువ యాదగిరి కమటం స్వామి, దయాకర్ మండల నర్సింలు బావాజీ శ్రీనివాస్ గడ్డమీద నవీన్ నారం రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్ల అక్రమ అరెస్టులు



రామాయపేట మేజర్ న్యూస్: ఆటో డ్రైవర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న ఆటో డ్రైవర్ లను నిజాంపేట పోలీసులు అరెస్టులు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లపై జీవితం కొనసాగిస్తున్న ఆటో డ్రైవర్లకు బిఆర్ఎస్,కాంగ్రెస్,లు మాకు చేసిందేమీ లేదన్నారు. గత బిఆర్ఎస్ పరిపాలనలో హైదరాబాద్ లో వాల్వో క్యాబ్లను ఏర్పాటు చేసిందని. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేయడంతో ఆటో డ్రైవర్ల పరిస్థితి దీని స్థితికి మారిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట కట్టుబడి ఉండి ఆటో డ్రైవర్లకు 12,000 ఇస్తామన్న మాటను నిలబెట్టుకోవాలన్నారు.ఇకనైనా ప్రభుత్వం ఆటో డ్రైవర్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు అబ్దుల్ పాషా, జాల పోచయ్య, అబ్దుల్, తాడెం మల్లేశం, షాదుల్,చాంద్ పాషా, సాయి,అప్సర్, బాబుమియా, బత్తుల ఉదయ్,తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి



మద్దూర్/మేజర్ న్యూస్: మద్దూరు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన మౌలిక వసతులను పాఠశాలను సందర్శించి విద్యార్థులకు తగు సూచనలు చేయడం జరిగిందన్నారు. పదవ తరగతి విద్యార్థులు 10 జి పి ఏ లక్ష్యంగా పరీక్షలకు సన్నద్ధం కావాలన్నారు. పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం ప్రిపరేషన్ కోసం ఉదయం కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వరదరాజు, పాఠశాల ధానోపాధ్యాయులు చంద్రశేఖర్ ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.